దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం 01 08 2025

సంపుటి 1 సంచిక 93

పేజీలు : 03

UDYAM / TS-09-0148996

చరిత్రలో ఈ రోజు

1882: భారత స్వాతంత్ర్యసమరయోధుడు పురుషోత్తమ దాస్ టాండన్ జననం (మ.1962).

1890: భావకవిత్వం మీద వ్యంగ్య రచనలు చేసిన తెలుగు కవి అనంతపంతుల రామలింగస్వామి జననం (మ.1977).

1900: రచయిత, సాహితీకారుడు పూడిపెద్ది కాశీవిశ్వనాథ శాస్త్రి జననం (మ.1962).

1920: భారతజాతీయోద్యమ నాయకుడు బాలగంగాధర తిలక్ మరణం (జ.1856). (చిత్రంలో)



1921: ఆధునిక తెలుగు కవి దేవరకొండ బాలగంగాధర తిలక్ జననం (మ.1966).

1932: హిందీ సినిమా నటి మీనాకుమారి జననం (మ.1972).

ఫ్యూచర్ సిటీకి గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు

రూ.4,621 కోట్లతో . ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల రోడ్డు

'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం..!



దశ, హైదరాబాద్: తెలంగాణలో 'ఫ్యూచర్‌సిటీ'కి అనుసంధానంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానుంది. ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తారు. మొత్తం రూ.4,621 కోట్లతో నిర్మించే ఈ రోడ్డు వల్ల మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. 100 మీటర్ల వెడల్పు, మెట్రో కోసం రిజర్వ్ చేసిన స్థలం దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని నిర్మిస్తున్నారు. అందులో భాగంగా ఔటర్ రింగు రోడ్డు.. రీజినల్ రింగు రోడ్డును కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ రహదారికి తాజాగా మార్గం సుగమమైంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని రావిర్యాల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంలోని ఆమనగల్లు వరకు నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు ఖరారయ్యాయి. దీనికి 'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం చేయడం విశేషంఈ మొత్తం 41.5 కిలోమీటర్ల రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాలలోని టాటా ఇంటర్‌ఛేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.20 కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. హెచ్ఎండీఏ టెండర్లను ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 'ఫ్యూచర్‌సిటీ' ప్రాజెక్టుకు ఈ రహదారి కీలక

..మిగతా 2వ పేజీలో →

ఫార్మా సిటీ సర్వే... అధికారులను అడ్డుకున్న రైతులు

ఫైల్

దశ, యాచారం: రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామం 2500ఎకరాల భూమి ఫార్మాసిటి కొరకు సర్వే చేస్తున్న అధికారులను నాలుగు గ్రామల రైతులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పార్మాను రద్దు చేసి తిరిగి రైతుల భూములు రైతులకు ఇస్తానన్ని హామీ ఇచ్చి ఇప్పుడు మా భూముల్లో పోలీస్ బలగాలను తీసుకొచ్చి సర్వేలు ఏలా చేస్తారని కోర్టులో స్టే ఉంది. ఏలాంటి సర్వేలు చేయద్దంటూ ఆర్డీఓకు మేడిపల్లి, కుర్మిద్ద, నానాక్ నగర్, తాటిపర్తి గ్రామల రైతులు వినతి పత్రం అందజేసారు.

పోలీసు కస్టడికి డాక్టర్ నమ్రత

దశ, సికింద్రాబాద్: సృష్టి కేసులో ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత కు పోలీసు కస్టడీ కోసం సికింద్రాబాద్ సివిల్ కోర్టు అనుమతినిచ్చింది సికింద్రాబాద్ సివిల్ కోర్టు పదవ అదనపు చీఫ్ మెజిస్ట్రేట్ ఐదు రోజుల పోలీస్ కస్టడీ విధిస్తూ తీర్పు వెల్లడించారు.సృష్టి కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత కు 5 రోజుల కస్టడీ విధింపులో కీలక విషయాలు బయటకి రానున్నాయి. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ లో ఇటీవల జరిగిన పరిణామాలు నేపథ్యంలో మరింత సమాచారాన్ని రాబట్టాలని ఉద్దేశంతో పోలీస్ కస్టడీకి విధించినట్టు పేర్కొన్నారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న A2 జయంత్ కృష్ణ,A6 ల పోలీస్ కస్టడీపై వాదనలు జరిగాయ.

13 ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో వివాహం

దశ, రంగారెడ్డి: పదమూడేళ్ల ఏళ్ల బాలికకు 40 ఏళ్ల వ్యక్తితో వివాహం జరిగింది. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ఘటన జరిగింది. ఎనిమిదో తరగతి చదువుతున్న ళ్ల బాలికకు చేవెళ్ల మండలం కందివాడకు చెందిన శ్రీనివాస్ గౌడ్(40)తో మే 28న బాల్య వివాహం జరిగింది. బాలికకు అత్తగారింటికి వెళ్లేందుకు ఇష్టం లేకపోవడంతో ఉపాధ్యాయులకు సమాచారం అందించింది. ఉపాధ్యాయులు తహసీల్దార్ రాజేశ్వర్, ఇన్స్పెక్టర్ ప్రసాద్లకు సమాచారం ఇవ్వడంతో అధికారులు రంగంలోకి దిగారు. వివాహం చేసిన తల్లి స్రవంతితో పాటు వరుడు శ్రీనివాస్ గౌడ్, పురోహితుడు ఆంజనేయులు, సంబంధం చూసిన వ్యక్తి పెంటయ్యపై కేసు నమోదు చేసారు. బాలికను సఖి సెంటర్కు తరలించారు.

స్పీకర్ కు 3 నెలల గడువు..

అనర్హత ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలన్న సుప్రీం

దశ, హైదరాబాద్: తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మూడు నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ పిటిషన్లపై కచ్చితంగా 3 నెలలకు మించకుండా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం తీర్పులో ఆదేశించింది. పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు కోర్టు వేయాలన్న విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అనే తీరుగా వ్యవహరించడం సరికాదని పేర్కొంది. గతంలో అనర్హత పిటిషన్ పై తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకరే మూడు నెలల్లో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని తీర్పు ఇవ్వడంతో ఈ అంశంపై ఉత్కంఠ వీడలేదు.ఏళ్ల తరబడి ఫిరాయింపు పిటిషన్లు పెండింగ్ లో ఉంచుకోవడం సరికాదని... అనర్హతపై సుప్రీంకోర్టులో పిటిషన్లు వేసిన తర్వాత స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడంతో పాటు చర్యలు తీసుకోవాలని సూచించింది. పార్టీ ఫిరాయింపుల

చట్టం పై పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికైన 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు అన్నది వ్యాజ్యం. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని, నిర్ణీత కాలవ్యవధిలో నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని, లేదంటే నేరుగా అనర్హత వేటు విషయంలో సుప్రీంకోర్టే నిర్ణయం తీసుకోవాలని పిటిషనర్లు కోరారు.

పాముకాటుకు గురై మహిళ మృతి

దశ, తిరుమలగిరి : పొలంలో వరి నారు తీస్తుండగా పాము కాటుకు గురై కన్నెబోయిన పుష్పలత (43) అనే మహిళ మృతి చెందిన సంఘటన సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలోని అనంతరం గ్రామంలో చోటుచేసుకుంది. కౌలుకు తీసుకున్న వ్యవసాయ భూమిలో పుష్పలత వరి నారు తీస్తుండగా ప్రమాదం జరిగింది.

పడకేసిన "డబుల్ బెడ్ రూమ్" ఇండ్ల నిర్మాణం పూర్తి చేయరా?

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్

దశ, భద్రాద్రి కొత్తగూడెం: పాత కొత్తగూడెంలో అసంపూర్తిగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇవ్వాలని అలాగే అదే పాత కొత్తగూడెంలో పేదలకు పంపిణీ చేసిన ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత కొత్తగూడెంలో గల అసంపూర్తిగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు పంపిణీ చేసిన ఖాళీ స్థలాలను గురువారం సిపిఎం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పోరాట ఫలితంగా ప్రభుత్వం నలభై ఎకరాల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేస్తే గత ప్రభుత్వం ఆర్భాటంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇల్లు పూర్తి అవ్వకుండానే మొండి గోడలకు డ్రా తీసి పేదలను మోసం చేసిందని వారు విమర్శించారు.

దశ, నల్గొండ :::

సాగునీటి కోసం తిప్పర్తిలో రైతుల ఆందోళన

నల్లగొండ జిల్లా పరిధిలోని తిప్పర్తి మండల కేంద్రంలో..సాగునీటి కోసం రైతులు ఆందోళన చేపట్టారు. నార్కెట్ పల్లి అద్దంకి హైవేపై కూర్చొని నినాదాలు చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి లక్షలాది క్యూసెక్కుల నీరు కిందకు విడుదల చేస్తున్నారని.. జిల్లాలోని ఏఎంఆర్పీ ఉదయ సముద్రం ప్రాజెక్టు పరిధిలో నీటిని విడుదల చేయడం లేదంటూ.. రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరు బావుల కింద వరి నారు మల్లు పోసుకున్నామని.. పానగల్ లోని ఉదయ సముద్రం ప్రాజెక్టు కింద D40 కెనాల్ సహా మిగతా కెనాల్స్ కి పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న రైతులకు.. బి ఆర్ ఎస్ , సి పి ఎం నాయకులు మద్దతు పలికారు. పోలీసులు చేరుకుని.. రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. ఈ సందర్భంగా.. నార్కెట్ పల్లి అద్దంకి హైవేపై కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

దశ, హైదరాబాద్:::

సమతా మూర్తి 3వ వార్షికోత్సవం ప్రధాని మోదీకి ఆహ్వానం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీని త్రిదండి చిన్నజీయర్ స్వామి, మైహోమ్ గ్రూప్ చైర్మన్ డా.జూపల్లి రామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రామురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం 3 వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది చివరలో నిర్వహించే ముగింపు వేడుకలకు విశిష్ట అతిథిగా రావాలని ఆహ్వానించారు.శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, మైహోమ్ గ్రూప్ చైర్మన్ డా.జూపల్లి రామేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రామురావు ఇటీవల ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం 3 వార్షికోత్సవాల సందర్భంగా ఈ ఏడాది చివరలో నిర్వహించే ముగింపు వేడుకలకు విశిష్ట అతిథిగా రావాలని ప్రధానమంత్రిని ఆహ్వానించారు. ఇందుకు ప్రధానమంత్రి మోదీ సానుకూలంగా స్పందించారు.

ప్రశాంత వాతావరణంలో జీవించండి

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన కమిషనర్

దశ, హైద్రాబాద్

పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ గురువారం పదవీ విరమణ పొందిన టివి హనుమంతరావు అడిషనల్ డీసీపీ,స్పెషల్ బ్రాంచ్, ఎం సుగుణ, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, (అకౌంట్స్), మహమ్మద్ షర్ఫుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీసీఎస్ ఎల్ బి నగర్, డి రామకృష్ణ, సబ్ ఇన్స్పెక్టర్, కంట్రోల్ రూమ్, మహమ్మద్ ఫైజుద్దీన్, సబ్ ఇన్స్పెక్టర్, సీఐ సెల్, వి సాగర్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ , ఉప్పల్ ఉమెన్ పోలీస్ స్టేషన్, మహమ్మద్ షంషీర్ ఖాన్, ఏఆర్ ఎస్ఐ హెడ్ క్వార్టర్ భువనగిరి) లకు సీపీ సుధీర్ బాబు రాచకొండ పోలీస్ కార్యాలయంలో సన్మానం చేశారు.

ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ఎంతో కాలం పాటు పోలీసుశాఖలో సమర్థవంతంగా, క్రమశిక్షణతో పనిచేసి తమ సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిరా, డిసిపి ఎస్బి జి నరసింహ రెడ్డి, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రవీందర్ రెడ్డి, సి ఏ ఓ అడ్మిన్ పుష్పరాజ్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి, కృష్ణా రెడ్డి, టేకుల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. సీసీ కెమెరాలు పరిశీలించి అధికారులకు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈరోజు ఉప్పల్ పోలీసుస్టేషన్ పరిధిలో బోనాలు జరుగుతున్న సందర్భంగా ఏరియాలలో భారీ బందోబస్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని అధికారులను సూచించారు.